బాధితురాలికి మాజీ మంత్రి పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, మార్చి 11 : మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మన్నెపురెడ్డి సతీమణి అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకొని మన్నెపురెడ్డి సతీమణిని పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. అనారోగ్యానికి గల కారణాలు, చికిత్స అనంతరం ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు రవిచంద్ర, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, చిట్యాల రాము, శేఖర్, ముద్దసార్, ఆశోక్, సుబ్బు, శివగౌడ్, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

అలంపూర్ ఆలయ ప్రతిష్టను కాపాడండి

- దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన అర్చక సంఘం

అలంపూర్, మార్చి 11 : రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠం జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ క్షేత్ర పవిత్రతను కాపాడాలని, విధులపై అనుచితంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ధార్మిక హిందూ సంఘం బాధ్యులు, ధూపదీప నైవేద్య అర్చక సంఘం బాధ్యులు కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా మీడియా, సామాజిక మాధ్యమాల్లో అలంపూర్ క్షేత్రం పేరు మారుమోగుతున్నదన్నారు. క్షేత్ర పవిత్రత భంగం వాటిల్లి, భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఆలయ ఈవో పురేందర్, ఆలయ ఉపప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ చెప్పిందే వేదం.. రాసిందే శాసనంలా.. పరిస్థితి తయారైందన్నారు. ఇద్దరు కలిసి నియంతల్లా పాలిస్తున్నారని ఆరోపించారు. అర్చకుడు బాధ్యతలు మరిచి ఓ వైపు విలేకరిగా, మరోవైపు అర్చకుడిగా కొనసాగుతూ రాసిందే శాసనంలా, చెప్పిందే వేదంలా.. తయారైందన్నారు. అధికార గర్వంతో స్థానిక ఎమ్మెల్యే విజయుడును సైతం లెక్క చేయకుండా వారు కుటుంబంతో సినిమాకు వెళితే అనుచితంగా ప్రవర్తించడం దారుణమన్నారు. పవిత్ర క్షేత్రంలో అర్చక వృత్తిలో ఉన్న అతనికి ఇది తగదన్నారు. ఆనంద్‌శర్మ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని, అతడిపై చర్యలు తీసుకోవాలని శివానందస్వామి డిమాండ్ చేశారు. ఆలయ ఆభరణాలు సురక్షతంగా ఉన్నాయా? లేదా? అన్ని ప్రశ్నించారు. మంత్రిని కలిసిన వారిలో జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు, లక్ష్మీకాంతాచార్యులు,న టరాజ్, అశోక్, అలంపూర్ వీహెచ్‌పీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మహిళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి

గద్వాల, మార్చి 11 : మహిళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమశాఖల ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ర్యాలీ కలెక్టరేట్ నుంచి కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు సునంద, నర్సింహులు పాల్గొన్నారు.

మార్కెట్ ముసాయిదా బిల్లును రద్దుచేయాలి

నిరసన తెలుపుతున్న నేతలు

వనపర్తి టౌన్, మార్చి 11 : నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును రద్దు చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకట య్య ప్రభుత్వాలను కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలన్నింటికి కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని, మిర్చి రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి కేంద్రం ఆదుకోవాలని, చెరుకు రైతులకు గిట్టుబాటు ధర టన్నుకు రూ.6వేలు ఇవ్వాలని, ఉపాధిహామీ పథకం కూలీరోజుకు రూ.600 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కొత్త చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అనిత, జిల్లా కన్వీనర్ రాజన్న, వెంకటమ్మ, బాలస్వామి ఉన్నారు.

గ్రూప్-1లో సత్తాచాటిన కొత్తకోట యువకుడు

కొత్తకోట, మార్చి 11 : ప్రభుత్వం సోమవారం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో కొత్తకోట పట్టణానికి చెందిన మండ్ల పుష్పలత, మండ్ల వెంకటస్వామి వారి కుమారుడు మండ్ల పవన్‌కుమార్ 510మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరి చి గ్రూప్-1లో ఉద్యోగం సాధించనున్నారు. స్వస్థలం మండలంలోని వడ్డెవాట గ్రామానికి చెందిన వెంకటస్వామి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్, రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

సత్తా చాటిన గొర్లఖాన్‌దొడ్డివాసి

గట్టు, మార్చి 11 : గ్రూప్-1 గొర్లఖాన్‌దొడ్డికి చెందిన రవికుమార్‌గౌడ్ సత్తాచాటాడు. 458.5 మార్కులతో ప్రతిభ కనబర్చారు.గోవిందమ్మ, మునిస్వామి గౌడ్ కుమారుడైన రవికుమార్‌గౌడ్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

పెబ్బేర్, మార్చి 11: ప్రభుత్వ బడుల అసంపూర్తి నిర్మాణాలతో పిల్లల చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్రచైర్మన్ యుగేంధర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వబడులకు సంబంధించి గతంలో చేపట్టి న భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో చదువుకునే విద్యార్థులు ఇబ్బందు లు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి గుత్తేదారులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. ఆయనవెంట బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్రకార్యదర్శి వీవీగౌడ్, జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్యయాదవ్, రాఘవేందర్ గౌడ్ ఉన్నారు.

అక్రమ లేఅవుట్ల రాళ్ల తొలగింపు

కొత్తకోట, మార్చి 11 : కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న కచ్చా లే అవుట్‌లలో ఉన్న సరిహద్దు రాళ్లను మంగళవారం మున్సిపాలిటీ సిబ్బంది తొలగించడం జరిగిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవడానికి అవకాశం కల్పించినప్పటికీ సంబంధిత లే అవుట్ యజమానులు, ప్లాట్ల యజమానులు డబ్బులు కట్టకుండా సరైన స్పందన లేకపోవడంతో అధికారులు ఈ క్రమ లేఅవుట్లపై చర్యలకు ఉపక్రమించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **B. ALLAIAH** S/o **B. SAILU,** age:33 years, Occ: Employed, R/o H.No. 4-115, Narsaipally Village, Kodair (M), Nagarkurnool Dist., I have changed my name as **B. SAI CHANDRA** in future for all the purposes.

NT-MBNR

CHANGE OF NAME

★ I, **DEVARAPOGU ARJUNAIAH** S/o **D. CHINNAIAH,** age:34 years, Occ: Employed, R/o H.No. 1-149, Jawaipally Village, Kollapur Mandal, Nagarkurnool Dist., I have changed my name as **DEVARAPOGU ARJUN** in future for all the purposes.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHORT TERM COACHING

★ SRI CHAITANYA JUNIOR COLLEGE uppal 45 days BIPC NEET and MPC EAMCET. Contact **K.ASHOK REDDY,** AO. **9441884705.**

NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 11 : మార్చి 31 చివరి నాటికి 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఎల్ఆర్ఎస్ లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణపై మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ టౌన్‌ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజినీర్లతో కలెక్టర్ ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి31న నాటికి 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకోవాలన్నారు. లేనివారు మార్చి 31 తర్వాత ఇండ్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూకు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. కచ్చా లే అవుట్ ఎల్ఆర్ఎస్ చేసుకోలేని ప్లాట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. 2020 తర్వాత కచ్చా లే అవుట్ చేసిన వారు, వాటిలో ప్లాట్లు తీసుకున్నవారు జిల్లాలో 29వేల మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారి నుంచి డబ్బులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఇప్పటికీ జిల్లాలోని 5మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25వేల మందికి నోటీసులు జారీ చేసినప్పటికీ ఆశించినస్థాయిలో క్రమబద్ధీకరణ జరగడం లేదని ప్రశ్నించారు. లేఅవుట్లు చేసిన వారు, ఓనర్లు, రైటర్‌లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో వార్డు ఆఫీసర్ల ద్వారా పోన్ చేయించి డబ్బులు కట్టించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ చేయించుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్ఆర్ఎస్ ఆమోదం లేని ప్లాట్లపై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వ్యాల్యూపై ప్రోరేటా ఫీజుతో పాటు 14శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా లేఅవుట్లు, ప్లాట్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 31 నాటికి కచ్చా లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికి చివరినిమిషంలో సర్వర్ పనిచేసుకుంటే లబ్ధిదారులు నష్టపోతారన్నారు. అందువల్ల వెంటనే డబ్బులు కట్టి క్రమబద్ధీకరించుకు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎట్టి పరిస్థితిలోనూ ఎల్ఆర్ఎస్ లేని ప్లాట్లను ప్రజలు కొనుగోలు చేయొద్దని జిల్లా ప్రజలకు సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ లేఅవుట్ ప్లానర్లు, టౌన్‌ప్లానింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టిన ప్లాటు యజమానులకు క్రమబద్ధీకరణ ఉత్తర్వుకాపీలను అందజేశారు.

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

వనపర్తి టౌన్, మార్చి 11 : వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం కింద నాట్కో ఫార్మాట్రస్ట్ సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ రాజేశం, నాట్కోఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ హెడ్ మదన్, టీబీ కన్సల్టెంట్ కలెక్టర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో నాట్కో సీఎస్ఆర్ హెడ్ మదన్ జిల్లావైద్యారోగ్యశాఖాధికారి శ్రీనివాసులు, సాయినాథ్‌రెడ్డి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

వనపర్తిటౌన్, మార్చి 11 : జిల్లాలో ప్రభుత్వం ద్వారా జరుగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయ భవనాలు, పాఠశాలల నిర్మాణం, మరమ్మతులు, అంగన్‌వాడీ భవనాల్లో మౌలిక సదుపాయాలు తదితర పనుల పురోగతిపై పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఎస్, ఐడీసీ ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన నిధులను ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపు ఖర్చు చేయాలని సూచించారు. ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపు కనీసం రూ.15 నుంచి రూ.16కోట్ల పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ఇంజినీరింగ్ సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యాదయ్య, పీడీ ఆర్డీవో ఉమాదేవి, ఆయా శాఖల అధికారులు మల్లయ్య, సుధారాణి పాల్గొన్నారు.

ఇండ్లు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

మేస్త్రిలతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 11 : ఇందిరమ్మ ఇండ్లను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించేందుకు మేస్త్రిలు శిక్షణను సమర్థవంతంగా ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. మంగళవారం పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పీఎం ఆవాస్‌యోజన గ్రామీణ్‌తో కలిసి నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మేస్త్రిలకు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో నిర్మించేందుకు ప్రభుత్వం అందజేసే రూ.5లక్షల నిధులతో నిర్మించేందుకు మేస్త్రిలకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఉత్తమ నాణ్యతతో ఇల్లు నిర్మించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమన్నారు. ఆరురోజుల శిక్షణలో పాల్గొనే ప్రతిమేస్త్రికి రోజుకు రూ.300 చొప్పున ఆర్థికసాయం అందిస్తోందన్నారుకార్యక్రమంలో గృహనిర్మాణశాఖ డైరెక్టర్ భాస్కర్, డీఈ నరేందర్, ఏఈ ప్రకాశ్, నిర్మాణ అధికారి శివశంకర్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకు లే అవుట్‌ల అభివృద్ధి..

ప్రభుత్వ నిబంధనల మేరకు లేఅవుట్ల అభివృద్ధి జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్లు 898, 900, 93 ప్రాంతాల్లో లే అవుట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రణాళికనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. 898లో లే అవుట్ తనిఖీ సందర్భంగా మౌలిక సదుపాయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్‌వెంట అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ దశరథం, అధికారులు శ్రీనివాస్‌రావు, కుర్మన్న, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి బొలేరో బోల్తా..

- ఇద్దరి పరిస్థితి విషమం

అయిజ రూరల్, మార్చి 11 : అదుపుతప్పి కూలీలు వెళ్తున్న బొలేరో వాహనం బోల్తాపడిన ఘటన మండలంలోని కిష్టాపురం సమీపంలో మంగళవారం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. రాజోలి మండలం చిన్నధన్వాడ, నసనూరు గ్రామాలకు చెందిన సుమారు 40మంది కూలీలు పనుల నిమిత్తం ఇటిక్యాల మండలం సాతర్లకు కూలీ పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామాలకు వెళ్తున్నక్రమంలో కిష్టాపురం సమీపంలో అదుపుతప్పి బొలేరో వాహనం బోల్తాపడింది. ఇందులో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరి మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం 108లో గద్వాల దవాఖానకు తరలించారు.

బావిలో పడి యువకుడు మృతి

వడ్డేపల్లి, మార్చి 11 : మునిస్పాలిటీ కేంద్రంలోని శాంతినగర్‌కు సమీపాన వున్న జమ్ములమ్మ ఆలయం పరిసరాల్లో వున్న బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కలుకుంట్ల గ్రామానికి చెందిన బోయ మద్దిలేటి (37) జమ్ములమ్మ ఆలయానికి వచ్చి బావివద్దకు వెళ్లగా కాలుజారి అందులో పడిపోయి ఈతరాక మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రేవల్లి, మార్చి 11 : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్నా రెండు ఇసుక ట్రాక్టర్లులు కేసు నమోదు చేశామని ఎస్సై రాము అన్నారు. ఆయన వివరాల ప్రకారం.. కొల్లాపూర్ మండల ఎన్నన్‌బట్ల గ్రామం నుంచి గుడిపల్లి గ్రామానికి వెళ్తుండగా ట్రాక్టర్, మరొక ట్రాక్టర్ నాగపూర్ చౌరస్తా దగ్గర వివరాలు సేకరించగా అనుమతులు లేకపోవడంతో రెండు ట్రాక్టర్లును పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రెండుట్రాక్టర్ల యజమానులపై శివయ్య, సత్యనారాయణ కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

గద్వాల అర్బన్, మార్చి 11 : ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలోని మోమిన్‌మల్ల కాలనీలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. మోమిన్‌మల్ల కాలనీకి చెందిన చిన్నమ్మ సోమవారం రాత్రిభోజనం అనంతరం నిద్రపోయింది. అనంతరం మంగళవారం ఉదయం అనుమానాస్పదంగా మృతి చెందింది .చిన్నమ్మ మృతిపై అనుమానాలు ఉన్నట్లు స్థానికులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్ రావు ఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీశారు. అనంతరం చిన్నమ్మ కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

గద్వాల అర్బన్, మార్చి 11 : పాతకక్షలు మనసులో పెట్టుకొని ఓ వ్యక్తిపై కొందరు వ్యక్తులు అమానుషంగా దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది.స్థానికుల వివరాల మేరకు.. మంగళవారం సాయంత్రం సమయంలో జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనీకి చెందిన రాము అనే వ్యక్తిపై కొందరు వ్యక్తులు పాత కక్షలు మనసులో పెట్టుకొని దాడి చేసినట్లు పేర్కొన్నారు. దాడిలో రాముకు తీవ్రగాయాలవ్వడంతో స్థానికులు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అనంతరం రాము ఫిర్యాదు మేరకు గద్వాల టౌన్ ఎస్సై కేసు నమోదు చేసి దాడి చేసిన వ్యక్తులపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

గోపాల్‌పేట, మార్చి 11 : పలు కారణాలవల్ల సీఈఐఆర్ పోర్టర్‌లో వెంటనే ఫిర్యాదు చేస్తే రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలకేంద్రానికి చెందిన రమేశ్, రాము రూ.20వేలు విలువగల రెడ్‌మీ, వన్‌ప్లస్‌నెల్ ఫోన్లను గత కొన్ని నెలల కిందట పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సెల్‌ఫోన్లను గుర్తించడం జరిగిందని తెలిపారు.

సైబర్ నేరస్తుల ప్రలోభాలకు గురికావొద్దు

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి

వనపర్తిటౌన్, మార్చి 11 : అత్యాశకు వెళ్లి సైబర్ నేరస్తుల ప్రలోభానికి గురికావొద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి రజిని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రధానమంత్రి కౌశల్ యోజన కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అత్యాశకు వెళ్లి సైబర్ నేరస్తుల ప్రలోభాలకు గురికావొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అలంపూర్‌లో...

అలంపూర్ చౌరస్తా, మార్చి 11 : ఆటోల్లో ఇతర వాహనాల్లో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని ఎస్సై మహేశ్ అన్నారు. మంగళవారం పుల్లూరు సమీపంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కలిగించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పాన్‌గల్, మార్చి11 : మండలంలోని అన్నారంతండాకు చెందిన సఖీబాయి బాధితురాలికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం నాయకులు ప్రేమ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సఖీబాయి శస్త్ర చికిత్స ఇటీవల చేయించుకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమె సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరు అయిందని తెలిపారు.

ఘనంగా శంబాజీ మహారాజ్ వర్ధంతి

అమరచింత, మార్చి 11 : మారఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ (శంబాజీ మహారాజ్) వర్ధంతిని మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న ఓ కట్ట వద్ద హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పందుల దొంగలకు రిమాండ్

- సినిమా తరహాలో ఘటన
- రూ.90వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం
- విలేకర్ల సమావేశంలో ఎస్సీ రావుల గిరిధర్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్సీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 11 : సినిమా తరహాలో పందుల దోపిడీ దొంగల కేసును చేధించి నలుగురు నిందితులు రిమాండ్, బొలేరో వాహనం, రూ.90వేల నగదు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సీ రావుల గిరిధర్ వెల్లడించారు. మంగళవారం ఎస్సీ కార్యాలయంలో సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వరస్వామి చెరువు కట్ట సమీపంలో నీటి వసతి ఉన్న షెడ్డు వేసుకొని చెన్నయ్య అనే వ్యక్తి 73 పందులను పెంచుకుంటున్నాడని , ఈనెలా 16న అంతర్రాష్ట్ర పందుల దోపిడీ దొంగలు బ్రిడ్జి కింద ఉన్న పందుల షెడ్డును అంజి, మహేశ్, బాలరాజు అనే ముగ్గురు వ్యక్తులు రెక్కి నిర్వహించారన్నారు. అక్కడున్న పరిస్థితులన్నింటిని సహచర దొంగలు భీమన్న, సుంకన్నలకు సమాచారం చేరవేసి ఈ నెల 17న పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఏ1 నిందితుడు సిద్దప్ప బొలేరో వాహనం తీసుకొని కర్నాటకలోని సింధనూరు నుంచి బయల్దేరి మార్గమధ్యలో అంజి, నాగరాజుతో పాటు ఎమ్మిగనూర్‌కు చెందిన భీమన్న, నాగరాజు, సుంకన్న, మహేశ్, ఓలికుంది అంజితో కలిసి 17న అర్ధరాత్రి 1.00 గంటల సమయంలో ఆత్మకూరు పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలేరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విన్న కాపలదారులు ఇద్దరు వ్యక్తులు నిద్రనుంచి లేచి కేకలు వేస్తు పందుల దగ్గరకు రాగా దొంగలు వెంట తెచ్చుకున్న గాజు సీసాలు , రాళ్లతో , కర్రలతో ఇద్దరికి బలమైన గాయాలు చేశారు. వారివద్ద ఉన్న సెల్‌ఫోన్‌లు లాక్కొని మార్గమధ్యలో జూరాల డ్యాంలో వేశారు. సిద్దప్ప అందరికి ఎమ్మిగనూర్‌లో వదిలిపెట్టి బెంగుళూరుకు వెళ్లి రూ.90 వేలకు పందులను అమ్ముకున